

www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

ఆదివారం, 21 జూలై 2024 పేజీలు : 3

# రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- రూ. 28.50 కోట్ల అంచనావ్యయంతో గోపన్‌పల్లితండా ఫ్లైఓవర్‌ను నిర్మాణం
- ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యే అరికెపూడి, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి తండా చౌరస్తా వద్ద రూ. 28 కోట్ల 50 లక్షల రూపాయల అంచనావ్యయం తో నిర్మించిన ఫ్లై ఓవర్ ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్లు భవనాలు సినీమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ, శాసనమండల సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, స్పెషల్ సెక్రటరీ ఆర్ అండ్ బి దాసరి హరిచందన ఐఏఎస్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్, శేరిలింగంపల్లి కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, శ్రీకాంత్, హమీద్ పటేల్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ గోపన్‌పల్లిలో కొత్తగా నిర్మించిన ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం జెండా ఊపి ఉమెన్ బైకర్స్‌ను అనుమతించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ, ఈ ఫ్లైఓవర్ ద్వారా శేరిలింగంపల్లి అభివృద్ధి చెందుతుందని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తమ ప్రభుత్వానిదని చెప్పారు.

2లో..




## ప్రాథమిక సహకార సంఘాల, డీసీసీబీ, డీసీఎంఎస్ ఛైర్మన్ పదవులకి

# రిజర్వేషన్‌లు ఎందుకు లేవు?

- ప్రాథమిక సహకార సంఘాల డైరెక్టర్‌లకి రిజర్వేషన్ వున్నప్పుడు మరి పీఏసీఎస్ ఛైర్మన్ లకి రిజర్వేషన్ ఎందుకు ఉండదు?
- డీసీసీబీ ఛైర్మన్, డీసీఎంఎస్ డైరెక్టర్ పదవులుకు రిజర్వేషన్ వున్నప్పుడు మరి డీసీసీభీ, డీసీఎంఎస్ ఛైర్మన్ పదవులకి కూడా రిజర్వేషన్ఎందుకు లేదు?
- మరి ప్రాథమిక సహకార సంఘాలు ప్రభుత్వం కిందకి రావా!
- ఒకవేళ ప్రభుత్వం కిందకు రాకుంటే డైరెక్టర్ పదవులకు రిజర్వేషన్ ఎందుకు ఉన్నట్టు?
- వచ్చే సంవత్సరము జరిగే సహకార సంఘాలు, డీసీసీబీ, డీసీఎంఎస్ ఛైర్మన్ ఎన్నికల్లో రిజర్వేషన్ అమలు చేయాలి.

2లో..

తెలంగాణ రాష్ట్రంలో ఒక్క ముఖ్యమంత్రి, మంత్రి పదవులు తప్పించి దాదాపూ అన్నీ పదవులకి రిజర్వేషన్ వున్నప్పటికీ కేవలం వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల ఛైర్మన్ పదవులకి రిజర్వేషన్ లేకపోవటం ఎంతవరకు సమంజసము అని రైతులు చర్చించుకుంటున్నారు మండల స్థాయిలో ప్రాథమిక సహకర సంఘాల ఛైర్మన్ పదవులకి రిజర్వేషన్ లేకపోవటము, అలాగే తెలంగాణా లోని ఉమ్మడి జిల్లా స్తాయిలో వున్న జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డీసీసీబీ) , జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) ఛైర్మన్ పదవులకి కూడా రిజర్వేషన్ లేదు .

● చొప్పదండి /కరీంనగర్, (అక్షరం న్యూస్ )



## తెలంగాణ ఉన్నత పాఠశాలల్లో

# పని వేళల మార్పు..

### ప్రాథమిక -ప్రాథమికోన్నత పాఠశాలల సమయాలతో సమానంగా హైస్కూల్ వేళలు..

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /(అక్షరం న్యూస్ ):** తెలంగాణ ప్రభుత్వం హైస్కూల్ టైమింగ్స్ మార్పు చేసింది. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల సమయాలతో సమానంగా హైస్కూల్ వేళలను మార్చింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఉదయం 9.00 నుంచి సాయంత్రం 4.15 వరకు పనివేళలు మార్పు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల సమయాలతో సమానంగా హైస్కూల్ వేళలను మార్చింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45కి బదులుగా ఉదయం 9.00 నుంచి సాయంత్రం 4.15 వరకు పనివేళలు మార్పు చేస్తూ విద్యాశాఖ ఉన్నత పాఠశాలల పనివేళల మార్పు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో కూడా యథావిధిగా

మిగతా2 లో..

# రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం





(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్కరికి, అధికారులకు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గోపన్ పల్లి తండా చౌరస్తా వద్ద వై ఆకారం లో ఫ్లైఓవర్ ను నిర్మించడం వలన గౌలిదొడ్డి నుండి వన్ వే ట్రాఫిక్ తరహాలో గౌలి దొడ్డి నుండి నల్లగండ్ల వైపు 430 మీటర్లు పొడవు, గౌలిదొడ్డి నుండి తెల్లాపూర్ వైపు550 మీటర్ల పొడవు గల మొత్తం 16 నెంబర్స్ స్పాన్స్ తో ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టడం జరిగినది అని తెలియచేసారు. ఎన్నో ఏండ్ల సమస్యకు నేటితో తెరపడింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు, మహిళ నాయకులు, మహిళ కార్యకర్తలు, అభిమానిలు, గోపనపల్లి తండ వాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాథమిక సహకార సంఘాల, డీసీసీబీ, డీసీఎంఎస్ ఛైర్మన్ పదవులకి రిజర్వేషన్‌లు ఎందుకు లేవు?







(మొదటి పేజీ తరువాయి)

అయితే వీటికి రిజర్వేషన్ లేకపోవటం వలన బీసే , ఎస్సీ , ఎస్టీ లకి చెందిన ప్రాథమిక సహకార సంఘాల సభ్యులు ఎంతో నష్టపోతున్నారు . బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు చెందిన సభ్యులు ఎక్కువ శాతం కేవలం రిజర్వేషన్ సౌకర్యం వున్న డైరెక్టర్ స్థానాల వరకే పోటీ చేసి డైరెక్టర్ ల గానే వుండి పోతున్నారు . రిజర్వేషన్ లేకపోవటం వలన జనరల్ స్థానాలలో గెలిచాన జనరల్ డైరెక్టర్ లతో పోటీ పడి ఛైర్మన్ పదవికి పోటీ పడలేకపోతున్నారు .

ప్రాథమిక సహకార సంఘాలు, డీసీసీబీ , డీసీఎం.ఎస్ లు ప్రభుత్వం కిందకి, ప్రభుత్వ పరిధిలోకి రావు అని అనుకున్నప్పుడు మరి ఛైర్మన్ స్థానాలకి రిజర్వేషన్ లేనప్పుడు మరి డైరెక్టర్ స్థానాలకి రిజర్వేషన్ వుండటము ఏమిటి అనే సందేహము అందరికీ తలెత్తుతుంది.

నష్టపోతున్న బీసీ ఎస్సీ ఎస్టీ సహకార సంఘాల సభ్యులు , నాయకులు :




సహకార సంఘముల ఛైర్మన్ పదవులకి, డీసీసీబీ, డీసీఎంఎస్ ఛైర్మన్ పదవులకి రిజర్వేషన్ లేకపోవటం వలన బీసీ ఎస్సీ , ఎస్టీ లకి చెందిన సహకార సంఘం సభ్యులు , బీసీ ఎస్సీ, ఎస్తే నాయకులు ఎంతగానో నష్టపోతున్నారు .దాదాపు రాష్ట్రం లోని అన్ని ప్రాథమిక సహకార సంఘాల ఛైర్మన్ లు గా గానీ అలాగే డిసీసీబీ డీసీఎమ్ఎస్ ఛైర్మన్ పదవులలో గాని ఎక్కడా కూడా బీసీ ఎస్సీ ఎస్టీ లకి చెందిన ఛైర్మన్ గా వున్న వారు అతి తక్కువ మంది అనే చెప్పవచ్చును.. ఎక్కడో ఏదో ఒక్క సహకార సంఘం లో అది కూడా సహకార సంఘాల ఛైర్మన్ పదవులకి అగ్రవర్ణాల కి చెందిన నాయకులు డైరెక్టర్ లు గా లేని ప్రదేశం లో మాత్రమే బీసీ ఎస్సీ, ఎస్టీ లు ఛైర్మన్ లు గా గెలుస్తున్నారు .

ఎందుకంటే 2005 కు ముందు ప్రాథమిక సహకార సంఘాల ఛైర్మన్ ఎన్నిక ప్రత్యక్ష పద్దతిలో వుండేది . 2005 లో జరిగిన ప్రాథమిక సహకార సంఘాల ఎన్నికల నుంచి అప్పుడు వున్న ముఖ్యమంతి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రాథమిక సహకార సంఘాలలో, డీసీసీబీ ఛైర్మన్ ఎన్నిక ను పరోక్ష పద్దతిలో ఎన్నికయ్యే విధం గా మార్పులు తీసుక వచ్చాడు . దీని మూలంగా సహకార సంఘాల ఛైర్మన్ గా సహకార సంఘాల లో డైరెక్టర్ లు గా ఎన్నికయిన వారి నుంచి 2/3 వంతు మంది అనగా మూడింటిలో రెండవ వంతు మంది డైరెక్టర్ లు ఎవరికి ఛైర్మన్ గా మద్దతు ఇస్తారో వారే ఛైర్మన్ గా ఎన్నికయ్యే అవకాశం వుంది . ఈయొక్క పరోక్ష పద్దతి వలన డైరెక్టర్ ల నుండి ఛైర్మన్ ను ఎన్నికయ్యే విదానం వలన డైరెక్టర్ ల ఎన్నికల్లోనే క్యాంపు రాజకీయాలు నడుస్తున్నాయి అదే విధం గా కొందరు ఛైర్మన్ గా ఎన్నికవుదామనుకునే నాయకులు డైరెక్టర్ పదవులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యేట్లు ఏర్పాటు చేసుకుంటున్నారు . అలాగే ఛైర్మన్ గా ఎన్నిక కావాలంటే డైరెక్టర్ ల మద్దతు కావాలి కాబట్టి చాలా ప్రాథమిక సహకార సంఘాలలో అలాగే డీసీసీబీ, డీసీఎంఎస్ సంఘాలలో డైరెక్టర్ ల మద్దతు కూడగట్టడం ఎంతో వ్యయప్రయాసలకి., ఆర్థిక ఇబ్బందులకి గురి కావలసి వస్తుంది . ముఖ్యం గా బడుగు బలహీన వర్గాలకి చెందిన నాయకులు ప్రాథమిక సహకార సంఘాల ఛైర్మన్ లుగా గానీ, డీసీసీబీ, డీసీఎంఎస్ ఛైర్మన్ లుగా చాలా చాలా తక్కువ మంది ఎన్నిక అవుతున్నారు . కాబాటి ఇప్పటికయినా తెలంగాణ రాష్ట్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సహకార సంఘాల, డీసీసీబీ, డీసీమఎస్ ఛైర్మన్ పదవులకి రిజర్వేషన్ విదానాన్ని కలిపించి బడుగు బలహీన వర్గాలు అయిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, లకి చెందిన సహకార సంఘాల సభ్యులు , డైరెక్టర్ లు నాయకులు ఆయా ప్రాథమిక సహకార సంఘాల చైర్మన్లు గానీ డీసీసీబీ చైర్మన్లు గాణనీ ,డీసీఎంఎస్ ఛైర్మన్ లుగా ఎన్నికయ్యే అవకాశంని కలిపించాలి. అప్పుడు వారు చైర్మన్ గా ఎన్నికయ్యే అవకాశం వుంది.

అయితే ఇప్పటికీ కొందరు అంటుంటారు ప్రాథమిక సహకార సంఘాలు ప్రభత్వ పరిది లోకి రావని , మరి ప్రభుత్వ పరిది లోకి రానప్పుడు మరి ప్రాథమిక సహకార సంఘాల డైరెక్టర్ పదవులకి రిజర్వేషన్ ని ఎందుకు అమలు చేసినట్టు అని సందేహం తలేత్త మానదు.

ప్రభుత్వ రంగ సంస్థలు అయిన క్రిబ్ కొ , ఇఫ్కో, నాబార్డ్ సంస్థల ద్వారా ప్రాథమిక సహకార సంఘాలు ఆర్థికముగా ఇతర విధాలుగా లబ్ది పొందినప్పుడు మరి ప్రభత్వ పరిది లోకి ఎందుకు రావు అనే అనుమానము కూడా తలెత్తుతుంది.

2014 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి ముఖ్యమంతి కేసీఆర్ తెలంగాణా రాష్ట్రం లోని వ్యవసాయ మార్కెట్ కమిటీలకి రిజర్వేషన్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసి వ్యవసాయ మార్కెట్ కమిటీ లలో ఎందరో బడుగు బలహీన వర్గాలకి చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ లకి చెందిన నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ లు గా ఎన్నికయ్యేందుకు దోహద పడ్డారు . వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో రిజర్వేషన్ లు కనుక లేకపోతే చాలా అతి తక్కువ మంది మాత్రమే బీసీ, ఎస్సీ. ఎస్టీ లకి చెందిన నాయకులు మాత్రమే వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ లుగా ఎన్నికయ్యే వారు . గత పది సంవచ్చరాలలో వ్యవసాయ మార్కెట్ కమిటీలలో రిజర్వేషన్ మూలంగా ఎంతో మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ లకి చెందిన నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ లు గా నియమించబడ్డారు .

మరి గ్రామాల్లో రైతులు ఎస్సీ, బీసీ, ఎస్టీ లలో కూడా ఎంతో మంది వున్నప్పుడు ఛైర్మన్ పదవులకి రిజర్వేషన్ లేకపోవడం ఎంతవరకు సమంజసం అని ఆయా వర్గాల రైతులు వాపోతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వున్న బీసీ, ఎస్సీ. ఎస్టీ సంక్షేమ సంఘాలు కూడా ఈయొక్క ఛైర్మన్ పదవులకి ప్రభుత్వం రిజర్వేషన్ కల్పించే వరకు పోరాడాలని బడుగు, బలహీన వర్గాల రైతులు కోరుతున్నారు. కావున ప్రభుత్వం ఇప్పటికయినా ప్రాథమిక సహకార సంఘాల ఛైర్మన్ పదవులకి, డీసీసీబీ, డీసీఎంఎస్ ఛైర్మన్ పదవులకి రిజర్వేషన్ సౌకర్యం ని కల్పించి బడుగు బలహీన వర్గాల వారు ఛైర్మన్ లుగా అయ్యేందుకు అవకాశం కలిపించాలని కోరుతున్నారు.

## శేరిలింగంపల్లి లో కేటీఆర్ ని కలసిన..తెరాస రాష్ట్ర నాయకులు రవీందర్



శేరిలింగంపల్లి జూలై 20 అక్షరం ప్రతినిధి: చందానగర్ ఒక ప్రవేట్ హాస్పిటల్ కు విచ్చేసిన మాజి మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ని మర్యాదపూర్వకంగా కలసిన తెరాస రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ఉద్యమ నాయకులము అందరం కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉపాధ్యాయుల దాతృత్వం పాఠశాలకు స్పీకర్ బహుకరణ

**జఫర్ గడ్,జులై20, అక్షరంన్యూస్ :** జఫర్ గడ్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిమ్మత్ నగర్ లో గత కొన్నేళ్లుగా విధులు నిర్వహించి ఇటీవల జరిగిన బదిలీలు పదోన్నతులలో భాగంగా ఈ పాఠశాల నుండి బదిలీ అయిన ఉపాధ్యాయులు నక్క కుమార్ పోలేపల్లి లక్ష్మణ్ మహ్మద్ సలావుద్దీన్ పుప్పాల సుమలత హిమ్మత్ నగర్ పాఠశాలకు రూ.16000 విలువైన స్పీకర్ బహుకరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాశ్ కు ఈ స్పీకర్ అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా ఈ పాఠశాల లో వివిధ విషయ నిపుణులు గా విధులు నిర్వర్తించి బదిలీ..పదోన్నతులతో ఈ పాఠశాల నుండి వెళ్ళిన ఈ ఉపాధ్యాయులు ఇంతటి విలువైన వస్తువును పాఠశాలకు అందించడం ఎంతో గొప్ప విషయం అన్నారు.విద్యార్థుల ఆదరాభిమానాలు తల్లిదండ్రుల మన్ననలు పొందిన ఈ ఉపాధ్యాయుల విధి నిర్వహణ ఎంత స్ఫూరిదాయకమో అర్థం అవుతోందన్నారు.ఈ సందర్భంగా ఈ ఉపాధ్యాయులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ రాపర్తి రమ గ్రామ మాజీ సర్పంచ్ తాటికాయల అశోక్ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు యార నీలమ్మ సోమిరెడ్డి మాజీ విద్యా కమిటీ చైర్ పర్సన్ యార మంజుల రవి పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## తెలంగాణ ఉన్నత పాఠశాలల్లో పని వేళల మార్పు..

(మొదటి పేజీ తరువాయి)

ఉదయం 8.45 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాలలు ఓపెన్ ఉంటాయి. ట్రాఫిక్ కారణాల దృష్ట్యా హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో పాఠశాలల్లోని పని వేళల్లో స్వల్ప మార్పులు ఉంటాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రతీ పాఠశాలలో విద్యుత్ తో పాటు మరుగు దొడ్లు ఉండేలా చర్యలు తీసుకోనుంది.అయితే ప్రభుత్వ పాఠశాలల్లో బయోమెట్రిక్ అమలు చేయాలని డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. ప్రభుత్వ ఉపాధ్యాయులు చాలా వరకు టైమ్ కు రావడం లేదని ఆరోపణలు ఉన్నాయి. కొంత మంది అయితే పాఠశాల ప్రారంభం అయిన రెండు మూడు గంటలకు వస్తున్నారని చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ ఉపాధ్యాయులకు బయోమెట్రిక్ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

## కలనే నమ్ముకున్న కళాకారులను ప్రభుత్వం ఇప్పటికైనా ఆదుకోవాలి



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 20 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ జిల్లా సంస్కృతిక కళాశాల సమాఖ్య కళాకారుల జేఏసీ కమిటీ ముఖ్య కళాకారుల శనివారం రోజున అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడమైనది కళాకారుల జేఏసీ కమిటీ చైర్మన్ కళాతపస్వి ఎల్లా పోశెట్టి మాట్లాడుతూ గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ ధూమ్ ధాం కళాకారులను అన్ని విధములుగా మోసం చేసిందన్నారు ప్రస్తుతం కళాకారుల కుటుంబాలు రోడ్డున పడి నానా ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేస్తూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వృద్ధ కళాకారులకు వృద్ధాప్య పింఛన్లు రెండు గదుల ఇండ్లను తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి నెలకు 20 వేల గౌరవ వేతనం అందించాలని ఇందిరమ్మ రాజ్యంలో కళాకారులకు న్యాయం చేయాలని కళాకారుల కుటుంబాలను ఆదుకోవాలని కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారుల జిల్లా సమాఖ్య గౌరవాధ్యక్షులు బొడ్డు రాములు, జిల్లా అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య, సమాఖ్య కోశాధికారి బుర్రి శంకరయ్య, కళానికేతన్ సేవా సంస్థ ప్రధాన అధ్యక్షులు మానువాడ లక్ష్మీనారాయణ, వేములవాడ అర్బన్ సాంస్కృతిక కళా సంస్థల ఉపాధ్యక్షులు గుమ్మడి రాజేశం గౌడ్, మండల సంస్కృతి కళాశాల కార్యవర్గ సభ్యులు చిలుముల రమేష్, సేవా సంస్థ గౌరవాధ్యక్షులు సోమినేని బాలు, కొనరావుపేట మండల సమాఖ్య అధ్యక్షులు నాయని సత్తిరెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు

## రైతు రుణమాఫీ హర్షనీయం..

**- జిల్లా సిపిఎం పార్టీ తరపున ధన్యవాదాలు.**




**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, జులై - 20 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాజన్న సిరిసిల్ల జిల్లాలో నీ క్రాప్ లోను తీసుకున్న బ్యాంకులకు బకాయి పడ్డ రైతులందరికీ రుణ మాఫీ చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఎం పార్టీ పక్షాన, మరియు రైతాంగం పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. గత టీఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రివర్యులు చంద్రశేఖర రావు విడుతల వారిగా మాఫీ చేస్తాను చెప్పి మాట తప్పి, అధికారంలో ఉన్నంత కాలం కాలయాపన చేస్తూ రైతులకు మాట ఇచ్చి ఎంతో ఇబ్బందికి గురి చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు రైతులకు రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని మాట ఇచ్చి నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మరొక్కసారి రైతాంగం పక్షాన సిపిఎం పార్టీ ధన్యవాదాలు తెలియజేస్తుంది. జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అందే విధంగా పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేసి ప్రతి రైతుకు లబ్ది పొందే విధంగా, అలాగే కొత్త క్రాప్ లోన్ లు కూడా అదే విధంగా బ్యాంక్ అధికారులకు ఆదేశాలు జారీ చేసి ప్రతి రైతు కు అదేవిధంగా చర్యలు తీసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఎం పార్టీ పక్షాన పత్రిక ముఖంగా జిల్లా కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో ముసురు వాతావరణం





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -19(అక్షరం న్యూస్ ):** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ముసురేసింది. శుక్రవారం రాత్రి నుంచి శనివారం కూడా ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. ఈ సీజన్‌లో ఈ స్థాయిలో వర్షం పడటం ఇదే కావడంతో ప్రజలు, రైతులు ఆనందం వ్యక్తం చేశారు. రానున్న రెండు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉదయం నుంచి వర్షపు జల్లులు కురిశాయి. ఉదయం నుంచి దఫ దఫాలుగా వాన కురిసింది. కొన్ని మండలాల్లో ఒక మోస్తరు వర్షాలు కురిసి పొలాల్లో నీరు చేరుతుండడంతో రైతులు పొలం పనులకు సన్నద్ధమవుతున్నారు. ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంలో అనేక మంది తమ ప్రయాణాలను వాయిదా వేసుకున్నారు. కొన్ని వ్యాపార సంస్థలను కూడా తెరవకపోవడంతో వాటికి సంబంధించిన సిబ్బంది ఇళ్లకే పరిమితమయ్యారు. అత్యవసరమైన వారు తప్ప ఎవరూ ప్రయాణించేందుకు ఆసక్తి చూపలేదు. దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన వారిలో చాలామంది తమ ప్రయాణాలను తాత్కాలికంగా వాయిదా వేసుకున్నారు వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు

రానున్న రెండు,మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవ కాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉంటూ అవసర మైన రక్షణ చర్యలు చేపట్టాల న్నారు. విద్యుత్ స్తంభాలు, భారీ వృక్షాలు పడిపోవడం, రహదారు లు, వంతెనలు దెబ్బతినడంతో రాకపోకలకు ఇబ్బం దులు ఏర్పడడం, ఇతరతా సమస్యలపై ఉన్న తాధికారుల ఆధ్వర్యంలో చర్యలు చేపట్టాలని సూచించారు మరో వైపు జిల్లాలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన జాగ్రత్తలు, ఏర్పాట్లు ముందస్తుగా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అధికారులను ఆదేశించారు. వర్షాల దృష్ట్యా 24 గంటలు, పెట్రో, బ్లూ కల్ట్స్ సిబ్బందితో గస్తీ నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని, వాగులు, చెరువులు, అలుగుల వద్దకు పిల్లలను, చేపల వేటకు వెళ్లనివ్వకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన తెలిపారు. విద్యుత్ స్థంబాలు, తడిసిన గోడలు, ఇంటి కప్పు రేకులకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. గ్రామాల్లో, పట్టణాలలోని ప్రజలు గుడిసెలు, శిథిలావస్థలో ఉన్న పాత ఇండ్లలో ఉన్న నివాసస్థులు అప్రమత్తంగా ఉండాలని, వర్షాలు తగ్గేవరకు మరోచోట ఉంటే క్షేమమని తెలిపారు. అత్యవసర సమయాలలో 100 కు సమాచారం అందిస్తే తక్షణ సహాయక రక్షణ చర్యలను చేపడతామని ఎస్పీ తెలిపారు.

# అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు





**- నష్ట నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి**

**- క్షేత్ర స్థాయిలో అధికారయంత్రాంగం పనిచేయాలి కొత్తగూడెం ఎమ్మెల్యే : కూనంనేని సాంబశివరావు**

**- వర్షాలు, వరదలపై జిల్లా, నియోజకవర్గ స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జులై.20/ అక్షరం న్యూస్ :** వర్షాలు, వరదలతో ఎలాంటి నష్టం వాటిల్లకుండా, ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సూచించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా, నియోజకవర్గ స్థాయి, మండలస్థాయి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో వర్షాలు, వరదలపై శనివారం సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు పొంగి అనేక గ్రామాలకు రాకపోకలు స్తంభించే పరిస్థితి ఏర్పడిందని యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉన్నందున వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను సూచించారు. మున్సిపల్ శాఖా, పంచాయతిరాజ్ శాఖలు పారిశుధ్యంపై ప్రత్యేక ధ్రుష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ వైద్యశాలల్లో కావాల్సిన మందులు అందుబాటులో ఉంచాలని, ఆస్పత్రుల్లో విద్యుత్తు, నీటి సరఫరా, పారిశుధ్యం నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేదిలేదన్నారు. రోడ్ల వెంట నీరు నిల్వకుండా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ స్తంబాలు, వైర్లు నేల కూలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, శిథిలావస్థకు చేరిన స్తంభాల స్థానాల్లో కొత్త స్తంబాలు ఏర్పాటు చేయాలనీ, ప్రమాదాలు చోటుచేసుకోకుండా తక్షణమే చెట్లను తొలగించాలని సూచించారు. వర్షాలకారణంగా నిర్వాసితులుగా మారిన కుటుంబాలు తదాచుకునేందుకు అన్ని సౌకర్యాలతో కూడిన పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని కోరారు. విద్యార్థులు రోగాలపాలుకాకుండా ప్రభుత్వ విద్యాసంస్థల ప్రాంగణాల్లో పారిశుధ్యం మెరుగుపర్చాలని, మరుగుదొడ్లు, స్వచ్ఛమైన త్రాగునీరు ఏర్పాటు చేయాలని, పిల్లల తల్లిదండులతో సమావేశాలు నిర్వహిచి పరిశుభ్రతపై అవగాహనా కల్పించాలని సూచించారు. రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులకు సంబంధించి జరుగుతున్న పనులను వెంగవంతగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితిలో ఆత్యవసరంగా కావాల్సిన నిధులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి సంబంధిత ఉన్నతాధికారులకు అందించాలని, నిధుల మంజూరుకు కృషిచేస్తానని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు లభిస్తాయని, సమస్యలనుఅధిగమించ గలుగుతాయన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజలకు భరోసా కల్పించాలని సూచించారు. సమీక్ష సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, డిఎస్పీ రెహమాన్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, పి ఆర్ ఈ ఈ ఎస్ శ్రీనివాస్, డీఈవో వెంకటేశ్వర చారి, విద్యుత్శాఖ డిఈ నందయ్య, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు, తహసీల్దార్లు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.